

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 17 ఫిబ్రవరి 2025 పేజీలు 8


# నరికి పడేయడమే మాపని

## ప్రజల ఇబ్బందులతో మాకేం పని

**మధురానగర్‌లో చెట్ల కొమ్మలను నరికి వదిలేసిన విద్యుత్ సిబ్బంది**

**అధికారులు శ్రద్ధ తీసుకోవాలంటున్న సంక్షేమ సమితి**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: "నరికి పడేయడమే మాపని, తర్వాత ప్రజల ఇబ్బందులతో మాకేంపని" అన్నట్లుగా ఉంది ఇక్కడి సిబ్బంది వ్యవహారం అని సదరు కాలనీ వాసులు వాపోతున్నారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో వారం రోజుల క్రితం విద్యుత్ శాఖ వారు చెట్ల కొమ్మలను నరికి వేయించారు. అయితే అలా నరికి పడేసిన కొమ్మలను వారం గడుస్తున్నా అక్కడి నుండి తొలగించకపోవడంతో కాలనీ వాసులు పలు ఇబ్బందులను ఎదర్కొంటున్నారు. దీంతో కాలనీ సంక్షేమ సమితి వారు సదరు కాంట్రాక్టరుకు ఫోన్ కాల్స్ చేసినా లిఫ్ట్ చేయడంలేదని, సంబంధిత ఏఈకి కూడా ఫోన్ చేసినా ఫలితం శూన్యమని పేర్కొంటున్నారు. దీంతో ఇక చేసేది లేక

మిగతా 2లో



# ప్రజలకు మెరుగైన వసతులు

## ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజలకు మెరుగైన వసతులు కలిపించేందుకు నిరంతరం కృాఎషి చేస్తున్నామని బి.ఆర్.ఎస్. పార్టీ విప్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద అన్నారు. ఆదివారం వార్డు నెం.132, జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జయరామ్ నగర్ లో రూ. 90 లక్షల వ్యయంతో పూర్తిచేసిన సీసీ రోడ్లను బి.ఆర్.ఎస్.పార్టీ విప్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ ఏ ప్రభుత్వంమైనా ప్రజల అవసరాలను గుర్తించి బలమైన రహదారులను నిర్మించి ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించడమే లక్ష్యంగా నిరంతరం అభివృాఎద్ధి పనులను చేపట్టాలని తెలిపారు. తమ కాలనీలో నాణ్యమైన రహదారులు అందుబాటులోకి రావడానికి కృాఎషి చేసినందుకు ఎమ్మెల్యేకు స్థానికులు కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, సంక్షేమ సంఘం అధ్యక్షులు కుంటి మల్లేష్, ప్రధాన కార్యదర్శి మన్నే హరినాథ్, ఉపాధ్యక్షులు లింగ బిక్షపతి, చైర్మన్ ఆర్ నరసింహ, కోశాధికారి ఎన్ చంద్రయ్య, సభ్యులు రాములు ఉపేందర్, నరేష్, అజయ్, కుమార్, యాది, రమేష్, ఈశ్వర్, సత్యనారాయణ, మల్లేష్, సత్తిబాబు, మహేష్, క్రాంతి, స్థానిక నాయకులు కుంట సిద్ధిరాములు, సంపత్ మాధవరెడ్డి, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, పోలే శ్రీకాంత్, విజయ హరీష్, రాములు యాదవ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నల్లచెరువు పార్కులో హెూలిస్టిక్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ విఎస్ రామచంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ బిపి కియోస్క్ ను కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిపి కియోస్క్ పార్కులో ఉదయం పూట వాకింగ్ చేసుకునే వారికి రక్తపోటు కియోస్క్‌లు అపాయింట్‌మెంట్ అవసరం లేకుండా ప్రజలు తమ రక్తపోటును త్వరగా సులభంగా తనిఖీ చేయడంలో సహాయపడతాయి అని అన్నారు. అధిక రక్తపోటు గురించి అవగాహన పెంచడంలో కూడా ఇవి సహాయపడతాయి అని తెలిపారు ఈ కార్యక్రమములో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మార్కెటింగ్ మేనేజర్ చంద్ర శేఖర్ సంతోష్, ప్రభాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్-సిటీ పనులకు స్థల పరిశీలన

## కమిషనర్ ఇలంబర్తి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోన్ లో పలు అభివృాఎద్ధి పనులకు ఆదివారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి స్థల పరిశీలన చేశారు. ఇంటర్ డిపార్ట్మెంట్ కన్వర్జెన్సీ పర్యటనలో భాగంగా హెచ్ఎండిఎ, వాటర్ వర్క్స్, టియస్ఐఐసి పోలిస్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలన చేసారు. వారితో పాటుగా జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, ప్రాజెక్టు మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ అధికారులతో పలు ప్రాంతాల్లో ప్రతిపాదించిన పనుల స్థల పరిశీలన చేసారు.హెచ్-సిటి ద్వారా ప్రతిపాదించిన ఫ్లై ఓవర్లు,రోడ్డు విస్తరణతో పాటుగా జంక్షన్ ఇంప్రూవ్మెంట్ పనుల ప్రతిపాదన పనులను ఈ సందర్భంగా పరిశీలించారు.

మిగతా 2లో

# హెచ్-సిటీ పనులకు స్థల పరిశీలన

**మొదటి పేజీ తరువాయి :**జంక్షన్ వద్ద హెచ్-సిటి ప్రతిపాదన పనుల వద్ద యుటిలిటీ తొలగింపుతో పాటు స్థల సేకరణకు చర్యలు తొందరగా తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సంబంధిత విభాగాల అధికారులతో కలిసి కమిషనర్ బస్సులో ప్రయాణించి ప్రతిపాదిత పనుల వద్ద ఆయా శాఖలకు సంభందించిన యుటిలిటీ విద్యుత్, వాటర్ వర్క్స్, టెలిఫోన్ వైర్లు వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కోరారు.హెచ్-సిటి పనుల టెండర్ ప్రక్రియ తుది దశలో ఉన్న నేపథ్యంలో పనులను కొనసాగించేందుకు యూటిలిటీలు తొలగింపు చర్యలు ముమ్మరంగా తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆయా హెచ్ ఓడి లను కోరారు.రాష్ట్ర ప్రభుత్వం హెచ్-సిటి పనులను ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆయా శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ అన్నారు.ఈ సందర్భంగా హెచ్-సిటి ద్వారా ప్రతిపాదించిన పనులైన ఖాజాగూడ జంక్షన్, సీపీ ఆఫీస్ గచ్చిబౌలి జంక్షన్, త్రిపుల్ ఐటీ జంక్షన్, విప్రో జంక్షన్, కాంటినెంటల్ జంక్షన్, డిఎల్ఎఫ్ రోడ్డు మజీద్ బండ (బొటానికల్ గార్డెన్), చందానగర్ రైల్వే స్టేషన్, లింగంపల్లి ఫ్లైఓవర్, శ్రీదేవి టాకీస్ గంగారం రోడ్డు, ఆల్విన్ ఎక్స్ రోడ్ తదితర ప్రతిపాదించిన పనుల స్థల పరిశీలన చేసిన జిహెచ్ఎంసి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర పురపాలక శాఖ డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక, వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి, జాయింట్ సి పీ డెవిస్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, టియస్ పి డి సి ఎల్ అధికారులు శేఖర్, పాండ్యన్, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, వేణు గోపాల్ రెడ్డి, టి యస్ ఐ ఐ సి ఎం డి విష్ణువర్ధన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్, జోనల్ సి పి, ఏ సి పి, ప్రాజెక్టు ఈ ఈ లు, డిప్యూటీ ఈ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పేరుగాంచిన రౌడీషీటర్లను అరెస్టు చేసిన సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు

### 2.3 కిలోల గంజాయి స్వాధీనం






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: పేరుగాంచిన ఇద్దరు రౌడీషీటర్లను అరెస్టుచేసి,వారివద్దనుంచి 2.3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు టాస్కఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....బార్కాస్ ప్రాంతానికి చెందిన గుర్రాల వ్యాపారి అయిన హబీబ్ తల్హా బిన అబ్దుల్ ఖదీర్ (27),చంచల్‌గూడ జైలు ప్రక్కన నివసించే కె. ఆనంద్ అగర్వాల్ అలియాస్ మహ్మద్ జోయబ్ (28)లు స్నేహితులు. హబీబ్ తల్హా చంద్రాయణ్‌గుట్ట పి.ఎస్.లో రౌడీషీటర్‌కాగా, ఆనంద్ అగర్వాల్ మాదన్నపేట్ పి.ఎస్.లో రౌడీషీటర్‌గా ఉన్నాడు. వీరిద్దరుకల్సి పలు నేరాలకు పాల్పడుతూ పోలీసుల చేతికి చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. ఇప్పటికే హబీబ్ తల్హామీద మొత్తం 18 కేసులు నమోదు అయి ఉన్నట్లు, ఆనంద్ అగర్వాల్‌మీదకూడ మొత్తం 11 కేసులు నమోదు అయినట్లు,ఇందులో హత్యా యత్నం కేసులు,ప్రాపర్టీ కేసులు నమోదు అయినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈనెల 14వ తేదిన తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు ఈ ఇద్దరు పేరుగాంచిన రౌడీషీటర్లను పట్టుకుని,వారివద్దనుంచి 2.3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం వారిని సంబంధిత పోలీస్ స్టేషన్‌లకు అప్పగించడం జరిగిందని అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడి కేసులో సౌత్ ఈస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదాబాబు,ఎస్.ఐ.లు ఎస్.కె. కవిఉద్దీన్‌ఎం. మధు,పి. సాయిరాం,పి.సి.లు, కానిస్టేబుళ్లు కె. దుర్గా ప్రసాద్,ఎల్. నర్సింగ్‌రావు తోపాటు చంద్రా యణ్‌గుట్ట,మాదన్నపేట్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


## వైభవంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కుమారుడి వివాహ మహోత్సవం


### వేడుకకు హాజరైన మంత్రి పొన్నం,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు,కాంగ్రస్,బీఆర్ఎస్,బిజెపి పార్టీ నాయకులు





మాదాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ సుజాత యాదవ్ దంపతుల ప్రథమ కుమారుడు రాగం అనిరుద్ యాదవ్, జాగృతి సాయి వివాహం వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది.మాదాపూర్ లోని హైటెక్స్ కన్వెన్షన్ లో ఆదివారం వివాహం జరగగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్,పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ప్రభుత్వ చీఫ్ విప్ ప ట న ం మహేందర్ రెడ్డి,పిఏసీ చైర్మెన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ,ఎంపి అనిల్ కుమార్ రెడ్డి , మాజీ మంత్రి కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ , మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి , జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి , మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎంపి హన్మంత్ రావు,ఎంబిసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ , మన్నే సతీష్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి , స్పోర్ట్స్ అథారిటీ చైర్ పర్సన్ శివసేన రెడ్డి , తదితర డివిజన్ల వ కార్పొరేటర్లు, పోలీస్ ఉన్నత అధికారులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. వివాహ మహోత్సవానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు హాజరు కావడంతో వివాహ వేడుకలో ఉత్సాహం పెరిగింది. తన కుమారుడి వివాహానికి హాజరు కావాలంటూ పలువురు రాజకీయ నేతలను, ప్రముఖులను కార్పొరేటర్ రాగం ఆహ్వానించారు. ఆయన ఆహ్వానం మేరకు ఆదివారం జరిగిన వివాహ మహోత్సవానికి పలువురు ప్రముఖులు, పార్టీ నేతలు హాజరై, నూతన జంటను ఆశీర్వదించారు. రాగం నాగేందర్ యాదవ్ కుటుంబసభ్యులతో పాటు వివాహానికి వచ్చిన వారిని ఆప్యాతంగా స్వాగతించి వేదికపైకి తీసుకెళ్లారు.





# నరికి పడేయడమే మాపని

**మొదటి పేజీ తరువాయి :**చివరికి కాలనీ సంక్షేమ సమితి వారు తమ సిబ్బందితోనే రోడ్ల పక్కన ఎక్కడ పడితే అక్కడ పేరుకుపోయిన చెట్ల కొమ్మలను తొలగింపజేశారు. ఈ విషయంలో అధికారులు బాధ్యత తీసుకోక పోవడం విచారకరమని, ఇకముందైనా ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా వారు శ్రద్ధ వహించాలని సంక్షేమ సమితి వారు, కాలనీ వాసులు కోరుతున్నారు.

## వైభవంగా సంకటహర చతుర్థి వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సంకటహర చతుర్థి సందర్భంగా నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామి వారి ఆశీర్వాదం పొందారు. ఈ పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎం .గోవిందరావు, ముక్కదేవేందర్ గుప్తా, కె కె వి. సత్యనారాయణ, మేకల జీతయ, రాము యాదవ్, మల్లికార్జున్, కృాఎష్ణ,రమేష్, వెంకట్రావు, కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: భర్త నిత్యం తాగేస్తూ గొడవ పడుతున్నాడని ఇంట్లో నుండి వెళ్లిన మహిళ అదృాఎశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ లోని కలానగర్ కు చెందిన కొండపల్లి శారద కూలి పని చేసుకునేది. ఆమె భర్త రోజు తాగి వస్తు గొడవ పడుతుండడంతో ఈ నెల 15వ తేదీన ఉదయం తన చిన్న బిడ్డతో కలిసి బయటకు వెళ్ళింది. మరో ఇద్దరు పిల్లలు ఇంట్లో వదిలి వెళ్ళగా, రాత్ర్ర వచ్చిన ఆమె భర్త కొండపల్లి శంకర్ ఆ సమయంలో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాడు. వారు చుట్టుపక్కల ప్రాంతాలు, కుటుంబ సభ్యుల వద్ద ఆరా తీయగా ఆచూకీ లభించలేదు. శారద తండ్రి జంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ వున ప్రతిష్ట మహోత్సవం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ మండల్ ఆఫీస్ ఆవరణలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయంలో నాలుగు రోజులుగా అమ్మవారి విగ్రహ వున ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదిత్య పరాశ్రీ స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పురోహితులు జనమంచి శేఖర్ శాస్త్రి సమక్షంలో పూజలు నిర్వహించారు. ఆదివారం యంత్రవిగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం, బలిహరణ, పూర్ణాహుతి, కళ్యాణం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోరీలకు పాల్పడిన ఘరానా నిందితులను పట్టుకున్న లంగర్‌హౌజ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విలాసవంతమైన జీవనాన్ని గడిపేందుకు చోరీలే తగిన మార్గమంటూ,అందుకు జల్సారాయుళ్లు ఏకంగా ఓ గ్యాంగ్‌గా ఏర్పడి,పగలు కాలనీల్లో రెక్కీ నిర్వహించి, తాళాలు ఉన్న ఇంటిని టార్గెట్ చేసుకుని, అర్ధరాత్రి పూట ఆ ఇంటి తాళాలను ఎంతో చాకచక్యంగా విరగ్గొట్టి, ఇంట్లోకి ప్రవేశించి, బీరువాల్లోనున్న విలువైన వస్తువులను తస్కరించి పరారీ అయి, పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్న ఘరానా గ్యాంగ్‌ను లంగర్‌హౌజ్ పోలీసులు ఎంతో చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేసినట్లు ,వారివద్దనుంచి 15 తులాల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి.చంద్రమోహన్ తెలిపారు. ఈ ఘరానా గ్యాంగ్‌ను పట్టించడంలో సి.సి.కెమెరాలు ఎంతో కీలకపాత్రను పోషించాయని డి.సి.పి. తెలిపారు. ఈ మేరకు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అదనపు డి.సి.పి. మహ్మద్ ఏక్బాల్ సిద్దిఖీ,గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్,లంగర్‌హౌజ్ ఇన్‌స్పెక్టర్ కె. రఘుకుమార్,గోల్కొండ పి.ఎస్.డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్‌లతోకల్సి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ ఘరానా గ్యాంగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. కూకట్‌పల్లి బాలకృష్ణనగర్‌కు చెందిన ఆరే సాయి (19),కూకట్‌పల్లి సాయిబాబానగర్ కాలనీ శారద స్కూల్ ప్రాంతంలో నివసిస్తున్న నమిలీ డేవిడ్‌రాజ్ (18),కూకట్‌పల్లి వి.ఆర్.మెన్స్ హాస్టల్‌కు చెందిన మాగంటి సాయికుమార్ (22)లు స్నేహితులు. వీరు దురవ్యసనాలకు బానిసై,విలాసవంతమైన జీవితాన్ని గడిపేందుకు చోరీలపై దృష్టిని కేంద్రీకరించారు. అందులో భాగంగా ఈ గ్యాంగ్ మొదట ఇంటి తాళాలను పగులగొట్టి ఇంట్లోకి చొరబడి,దొంగతనాలకు పాల్పడడం ప్రారంభించారు. ఈ గ్యాంగ్ మధ్యాహ్నం సమయంలో కాలనీల్లో రెక్కీ నిర్వహిస్తూ,తాళాలు వేసిఉన్న ఇళ్లను టార్గెట్‌చేసి, ఆదే రోజు అర్ధరాత్రి ఆ ఇంటి తాళాలను చాకచక్యంగా విరగ్గొట్టి,ఇంట్లోకి ప్రవేశించి, బీరువాల్లోనున్న బంగారు అభరణాలు,డబ్బులను,విలువైన వస్తువులను దొంగిలించి పరారీ అయ్యేవారు. లంగర్‌హౌజ్ పోలీస్ పరిధిలో ఈ ముఠా జనవరి నెల 15వ తేదిన రాత్రి శేఖర్‌గౌడ్ అనే వ్యాపారి ఇంట్లోకి ప్రవేశించి, చోరీకి పాల్పడడంతో,సదరు ఇంటి యాజమాని పి.ఎస్.లో నేరుగా ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును అందుకున్న లంగర్‌హౌజ్ పోలీసులు సి.సి.కెమెరాలను ఆధారంగా చేసుకుని ధర్యాప్తును ముమ్మరంచేసి, ఏట్టకేలకు తప్పించుకుని తిరుగుతున్న ఘరానా గ్యాంగ్‌ను అరెస్టుచేసినట్లు డి.సి.పి. తెలిపారు. ఫిర్యాదు జనవరి,15వ తేదిన నమోదు కాగా, ఫిబ్రవరి,14వ తేదిన లంగర్‌హౌజ్ పోలీసులు ఈ ఘరానా గ్యాంగ్‌ను పట్టుకున్నారు. ఈ గ్యాంగ్ లంగర్‌హౌజ్ పి.ఎస్.లో ఒకటి,జూబ్లీహిల్స్ పి.ఎస్.లో ఒకటి, చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8.234 తులాల బంగారు అభరణాలు,సూరారం పి.ఎస్.లో ఒకటి, నాగోల్ పి.ఎస్.లో ఒకటి,వనస్థలిపురం పి.ఎస్.లో ఒకటి చొప్పున క్రిమినల్ కేసులు నమోదు అయినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసును సకాలంలో ఛేధించిన ఘరాన గ్యాంగ్‌ను పట్టుకున్నందుకుగాను డి.సి.పి. ప్రత్యేకంగా లంగర్‌హౌజ్ పోలీసులు అభినందించి,రివార్డుకోసం నగర పోలీస్ కమీషనర్‌కు సిఫారసు చేస్తానని డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఎస్.ఐ. రాఘవేంద్రస్వామి, గోల్కొండ,లంగర్‌హౌజ్ పి.ఎస్. క్రైమ్ స్టాఫ్ పి.సి.లు కుమార్ కమల్ శెట్టి, తమ్మగౌని సురేష్ కుమార్,జె. వేంకటేష్,అజ్జర్,శ్రీకాంత్,మహ్మద్ అమీర్ షరీఫ్,కె. దినేష్‌కుమార్‌లు ఘరానా గ్యాంగ్‌ను పట్టుకోవడం ఎంతో కీలకపాత్రను పోషించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలో డిబిపి అభ్యర్థులను గెలిపించండి : వడ్లమూరి కృష్ణ స్వరూప్



హైదరాబాద్/ మేజర్ న్యూస్ : కరీంనగర్. మెదక్. నిజామాబాద్. ఆదిలాబాద్ జిల్లాల. ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి దళిత బహుజన పార్టీ, MLC అభ్యర్థులు గా పోటీ చేస్తున్న గవ్వల శ్రీకాంత్. గవ్వల లక్ష్మీ ల గెలుపుకు ఎన్నికల ప్రచార%శీ% నిమిత్తం పార్టీ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ నేతృత్యం లో బృందం హైదరాబాద్ నుండి ఉత్తర తెలంగాణ ప్రాంతం నకు ఆదివారం హైదరాబాద్ నుండి తరలి వెళ్లారు. పట్టభద్రులను. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కాకుండా,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్యాలు మోసం చేశాయని. నిరుద్యోగులకు భృతి చెల్లించకుండా ద్రోహం చేశాయన్నారు.పట్టభద్రులకు ఉపాధి. ఉద్యోగ కల్పనకు పారిశ్రామిక అవకాశాలు చూపించకుండా రేవంత్ రెడ్డి. బీజేపీ సర్కార్ లు నిర్లక్ష్యం చేశాయన్నారు. ప్రైవేట్ విద్యా దోపిడీ, వ్యాపారులకు కాంగ్రెస్. బీజేపీ పార్టీ లు టికెట్లు ఇచ్చి పట్టభద్రుల. ఉపాధ్యాయ ఎన్నికల ను కార్పొరేట్ వ్యాపారం గా మా ర్చివేశాయని ఆరోపించారు. దళితుల మధ్య చిచ్చుపెట్టి విద్యా. ఉద్యోగ రిజర్వేషన్ లను వర్గీకరణ పేరుతో మాల. నేతకాని బేగరి తదితరుల 57 ఎస్సీ కులాలకు విద్యా. ఉద్యోగ రిజర్వేషన్ అవకాశలను కేటాయించకుండా ద్రోహం చేసారన్నారు. వర్గీకరణ చేపట్టి మాల. నేతకాని బౌషత్ ను దెబ్బతతీసిన కాంగ్రెస్. బీజేపీ వంటి మనువాద. కాషాయ దోపిడీ పార్టీ ల %మీాజ% అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించాలని
దళిత బహుజన పార్టీ అభ్యర్థులు గవ్వల శ్రీకాంత్.(పట్టభద్రుల) సీరియల్ నెంబర్ 5 కు జి. లక్ష్మీ సీరియల్ నెంబర్( 3) లను గెలిపించండి అంటూ పిలుపు ఇచ్చారు.

## కీర్తిలాల్స్‌లో డైమండ్ జ్యువెలరీ కలెక్షన్ ప్రారంభం






హైదరాబాద్,మేజర్ న్యూస్ : ప్రముఖ ఆభరణాల సంస్థ కీర్తిలాల్స్, తన తాజా సేకరణ ప్రదర్శన అమ్మకాల ఎగ్జిబిషన్ ది మ్యూజ్ లై కీర్తిలాల్స్ ను ప్రారంభించింది. హైదరాబాద్ లోని సోమాజిగూడ కీర్తిలాల్ షోరూమ్ లో ఈ ఆవిష్కరణ జరిగింది. ఇది ఆభరణాల ప్రేమికులను ఫ్యాషన్ ఔత్సాహికులను ఆకర్షించేలా ఉన్న "ది మ్యూజ్ ౖటై కీర్తిలాల్స్" అనేది ఆధునిక మహిళ కి నచ్చేలా, ఆధునిక డిజైన్లు మరియు కీర్తిలాల్స్ యొక్క సంప్రదాయ శిల్పకళా నైపుణ్యాన్ని సమ్మిళితం చేసి రూపొందించిన అద్భుతమైన ఆభరణాల శ్రేణిని కలిగివుందని కీర్తిలాల్స్‌డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ చెప్పారు. సూక్ష్మమైన వివరాలు, వినూత్న నమూనాలు, బహుముఖతపై ప్రత్యేక దృష్టితో, ఈ సేకరణ నేటి ఆధునిక వినియోగదారుల కోసం కొత్త ప్రమాణాలకు తీసుకెళ్తుందన్నారు."ది మ్యూజ్ బై కీర్తిలాల్స్' మా సృజనాత్మకతకు ఆవిష్కరణల పట్ల మా నిరంతర నిబద్ధతకు ప్రతిక అన్నారు. ఈ సేకరణలోని ప్రతి ఆభరణం మాస్టర్ హస్తకళాకారుల నైపుణ్యాన్ని, ఖచ్చితత్వాన్ని ప్రతిబింబిస్తూ, సమకాలీన డిజైను కాలాతీత వైభవంతో మేళవిస్తుందన్నారు. ఈ సేకరణను ప్రత్యేకంగా ప్రదర్శించిన షోరూమ్, సంప్రదాయ ఆధునిక దుస్తులకు సరిగ్గా సరిపోయే స్టేట్మెంట్ నెక్లెస్లు, సొగసైన చెవిపోగులు, వివిధ డిజైన్లలో ఉన్న ఉంగరాలు స్టైలిష్ కంకణాలు సహా విభిన్న తరహా ఆభరణాలు ప్రదర్శనలో ఆకట్టుకున్నాయి.

# ఆటోడ్రైవర్లకు ప్రత్యామ్నాయం చూపండి

### ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోండి

### ఎల్బీనగర్‌లో ఆటో డ్రైవర్ల నిరసన ప్రదర్శన

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఉచిత బస్సు పథకం మూలంగా ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయం చూపి వారి కుటుంబాలను ఆదుకోవాలని రంగారెడ్డి జిల్లా ఆటో ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఆటో ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ నాయకులు ఊదర రమేష్ అధ్యక్షతన ఆదివారం ఎల్బీనగర్ చౌరస్తా నుంచి గుంటి జంగయ్యనగర్ కాలనీ వరకు కార్మికులు నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆటో ట్రాన్స్‌పోర్ట్ అధ్యక్షులు కడారి రాములు హాజరై తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలైనా కూడా ఉచిత బస్సు పథకం వల్ల నష్టపోతున్న ఆటోడ్రైవర్ల కష్ట నష్టాలను పట్టించుకోకపోవడం హేయమైన చర్య అన్నారు. ఆటో డ్రైవర్ల కష్ట నష్టాలను భరించలేక గతంలో జెఎసి ద్వారా బంద్‌కు పిలుపునిస్తే ప్రత్యామ్నాయం చూపుతాం బంద్‌ను విరమించుకోవాలన్న హామీని ప్రభుత్వం విస్మరిచిందని,




కార్మికులను చర్చలకు పిలవకుండా ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా ప్రభుత్వం వ్యవహరించడం భావ్యం కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ప్రతినిదులను చర్చలకు పిలిచి తమ సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో జె.ఎ.సి ఆధ్వర్యంలో ఆంధోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటోడ్రైవర్లు రమావత్ రాములు, ఎన్. రవి, కొర్ర కుమార్, రమేష్, జంగయ్య, పి. శివ, రఘు, రమావత్ జగన్, రమావత్ భాస్కర్, గణేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## 2030 నాటికి హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ డిమాండ్ 20 కోట్ల చ.అడుగులకు చేరిక

బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : 2030 నాటికి హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ డిమాండ్ 20 కోట్ల చదరపు అడుగులు దాటనుందని సీబీఆర్ఈ–హైసియా సంయుక్త నివేదిక వెల్లడించింది. సీబీఆర్ఈ ఇండియా సీఈఓ అన్షుమన్ మేగజైన్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం ఆఫీస్ స్థలంలో హైదరాబాద్ 15% వాటా, గ్రీన్ సర్టిఫైడ్ ఆఫీస్ స్థలంలో 18% వాటా కలిగి ఉందన్నారు. 2014 తర్వాత గ్లోబల్ కంపెనీల డిమాండ్ పెరగడంతో నగరంలోని ఆఫీస్ స్పేస్ గిరాకీ మూడింతలు పెరిగింది. 2024 డిసెంబర్ నాటికి 137 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్థలం ఉండగా, 2024లో 12.3 మిలియన్ చదరపు అడుగులు లీజుకు ఇచ్చారు. ఐటీ రంగం 31%, లైఫ్ సైన్సెస్ కంపెనీలు 21%, ఫ్లెక్సిబుల్ స్పేస్ ఆపరేటర్లు 14% ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకున్నారు. విభిన్న రంగాలకు చెందిన సంస్థలు హైదరాబాద్‌ను తమ కార్యాలయ కేంద్రంగా ఎంపిక చేసుకోవడం ఈ వృద్ధికి ప్రధాన కారణంగా పేర్కొన్నారు.

# ఓదార్పు



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బీజేపీ నేత రంగ రాజ్ గౌడ్‌కు ఘననివాళి అర్పించారు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ. కవాడిగూడలోని తాళ్ళబస్తిలో ఉన్న రంగరాజ్‌గౌడ్ కుటుం బ సభ్యు లను పరమార్శించి వారిని ఓదార్చారు. ప్రమాదంలో గాయపడిన రంగంరవి కుమార్ ను కలిసి జరు గుతున్న వైద్యం గూర్చి అడిగి తెలుసు కున్నారు గవర్నర్ బండారు దత్తాత్రేయ. త్వరంగా కోలు కోవా లని ఆకాంక్షించారు. –ముషీరాబాద్, మేజర్‌న్యూస్

**CHANGE OF NAME**

VEMULA RAJKUMAR (Old Name) S/o Vemula Shyam Sundhar, Age: 2 years 3 months, shall hence forth be known as VEMULA PRUDHVI RAJ (New Name) S/o Vemula Shyam Sundhar, H. No. 13-9-1/3/28A, Radha Krishna Nagar, Borabanda, Balanagar, Hyd 500018.

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT : AT : SECUNDERABAD
O.S.No. 152 of 2025

Between :
Venaz Singh W/o Brij Pal Singh, D/o Noshir Gustasp Jalnawala Aged about 65 years Occ: Household, R/o B-24, 1st Floor, Sector -48, Gautham Buddha Nagar, Noida, U.P.- 201301. ...Plaintiff
And
1. The Tahasildar, Maredpally Mandal, Secunderabad
... DEFENDANTS
2. All concerned

NOTICE

The plaintiff herein had filed the above suit for declaration to declare her as legal heirs of late Noshir Gustasp Jalnawala, S/o. Late Gustasp E Jalnawala and Nawsha Noshir Jalnawala, W/o. Noshir Gustasp Jalnawala against all concerned (D2). The Hon'ble Court was pleased to order for substitute service for any objections from anybody and posted the matter to 12-03-2025.

Hence, if any one got any objections are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorized counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated as per law.

Hence, this notice.

(BY ORDER OF THE COURT)
M.T.SRINIVAS KUMAR
Y.MEHAR SREE &
B.GAJANAND, Advocates,
Rajendranagar,R R Dist
9247474763, 9346666636.

# కమిటీ సభ్యులంతా కలిసికట్టుగా ఉండాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కమిటీ సభ్యులంతా కలిసికట్టుగా ఉంటూ స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని, తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటమాని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీ పార్క్ స్థలంలో సమావేశమై నూతనంగా ఎన్నుకో బడిన కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ గా రెడ్డిపల్లి సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ గా లక్ష్మి, కాలప్ప, జనరల్ సెక్రెటరీ గా దేవరాజ్, ఉదయ్, ప్రచార కార్యదర్శిగా కోటేష్ యాదవ్, ప్రవీణ్ చారి, కోశాధికారిగా మోహన్ ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మీకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏడవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగుల మధుసూదన్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ ఆవుల రాము యాదవ్, మోరంపూడి శ్రీనివాస్, కమిటీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ నేత కుటుంబానికి పరామర్శ



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట డివిజనుకు చెందిన మైనారిటీ నేత అర్ఫత్ తల్లి మరణించారు.విషయం తెలుసుకున్న సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శిం చారు.బికెగూడలోని అర్ఫత్ ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు.ఇంట్లో పెద్దను కోల్పోవడం బాధాకరమన్నారు.మనసును గట్టిగా చేసుకోవాలని ధైర్యం చెప్పారు.కోట నీలిమ వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# పేద మధ్యతరగతి వర్గాలకు అండగా దళిత చైతన్య సంఘం

## -వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ

సీతాఫలమండి, మేజర్ న్యూస్: పేద మధ్య తరగతి వర్గాలకు అండగా దళిత చైతన్య సంఘం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని దళిత చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ అన్నారు. ఈ మేరకు దళిత చైతన్య సంఘం ఏర్పడి 8 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం సనత్ నగర్ బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద నిరుపేత మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ.. తన తల్లి శాంతాబాయి చేతుల మీదుగా పేద మహిళలకు ఉచితంగా చీరలపు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముప్పిడి నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న దళితులను ఏకం చూస్తూనే ఇతర కులాల పేద మధ్యతరగతి వర్గాలకు అండగా ఉంటామని చెప్పారు. ఎప్పటికప్పుడు పేద ప్రజలు సమస్యలను తెలుసుకొని వాటిని పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా తమ సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అంతకు ముందు బల్కంపేట ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి పాదాల వద్ద పేదలకు ఉచితంగా పంపిణీ చేసే చీరలను పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడితో పాటు అభిషేక్, సందీప్, రత్నమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం.. వేంకటేశ్వరుడి కళ్యాణం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మామిడి తోరణాలు, విద్యుద్దీపాల అలంకరణలో కల్యాణ మండపాన్ని ముస్తాబుచేసి, వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ కమ నీ యంగా శ్రీ వేంకటేశ్వరుడి కల్యాణ వేడుక శాస్త్రోక్తంగా సాగింది. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎంక్లేవ్ నందు వైభవోపేతంగా నిర్వహించిన శ్రీ వె ంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ విచ్చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ స్వామి వారి కరుణా కటాక్షలతో ప్రజలంతా సుభిక్షంగా, సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాజశేఖర్ రెడ్డి, ఇంద్రా రెడ్డి, కిరణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, వేణు గోపాల్, వెంకట్, వుప్పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



గాజులరామారం మేజర్ న్యూస్ : మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని , బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆకాంక్షించారు. ఆదివారం 125 గాజుల రామారం మెట్కని గూడ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు నిర్వహించిన జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మల్లన్న జాతరలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, మూసా ఖాన్, తారా సింగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, విజయ్, శ్రీశైలం, ప్రసాద్, జగద్గిరిగుట్ట శ్రీ వేంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శివ నాయక్, మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు పరిశే శ్రీనివాస్ యాదవ్, పాండు యాదవ్, మల్లేష్ యాదవ్, బాల్ రాజ్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, యాదగిరి యాదవ్, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





లిటిల్ మిలీనియమ్ వినయ్‌నగర్ కాలనీ సైదాబాద్ బ బ్రాంచ్ స్కూల్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది.బాలలు కే.రిత్విక తదితరులు చేసిన డాన్స్ సమ్మోహనంగా జరిగింది.మంజుల ,అకాడమిక్ కోఆర్డినేటర్ కీర్తి, టీచర్స్ ఈ వేడుకను సమన్వయం చేసారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# 'రచయితల సమాజ మార్పుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలి' : అబ్దుల్ రషీద్

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కవిత్వం రాయడం ,చెప్పడం కాదని, ప్రజాక్షేత్రంలోకి వెళ్ళి సమాజమా ర్పుకు, రుగ్మతలను పారద్రోలేందుకు కవులు, రచయితలు పాటుపడాలని మహ్మద్ అబ్దుల్ రషీద్ సర్వజన సాహితీ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు పేర్కొన్నారు.ఆపదలో ఉన్నవారిని ప్రత్యక్ష్యంగా ఆదుకోవాలని సూచించారు.బస్తీల్లో, కాలనీల్లో కార్నర్ మీటింగ్స్ నిర్వహించి ప్రజల సమస్యల బాగుకోసం రచయితలు కృషిచేయాలని రషీద్ పేర్కొన్నారు. త్యాగరాయగానసభలో జరిగిన ఈ కార్యక్ర మంలో డా.దీపక్ న్యాతి,మహ్మద్ అన్వర్, రవీంద్రబాబు అరవ, రాములు పాల్గొన్నారు. అబ్దుల్ రషీద్ శ్రీమతి ఇటీవల మరణించడంపై పలువురు కవులు ఘననివాళులు అర్పించారు.



# చూసి మురవడానికేనా ఈ నల్లా పైపులు

- బడ్జెట్ మంజూరైనా పనులు మొదలు పెట్టరా?
- అధికారులకు ముహూర్తం కావాలా??
- అమాత్యులు రిబ్బన్ కట్ చేస్తే కానీ ముందుకు సాగరా???
- అయినా అధికారులకు రాజకీయాలతో ఏంపని????
- ఆగ్రహం వ్యక్తం చేసిన కార్పొరేటర్ దేదీప్య





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: "అయ్యావారు వస్తేగానీ అడుగు ముందుకేయం" అన్నట్లుగా ఉంది సదరు అధికారుల వ్యవహారం చూస్తుంటే అని వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ వాపోయారు. డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ మసీదుగడ్డలో సుమారు 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వాటర్ పైప్‌లైన్ పనులకు బడ్జెట్ మంజూరై సంవత్సరం గడుస్తున్నా జలమండలి అధికారులు పనులు చేపట్టకపోవడం విడ్డూరమని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు జవహర్‌నగర్‌లో సంవత్సరం కాలంగా అలంకార ప్రాయంగా పడివున్న వాటర్ పైపులను ఆమె ఆదివారం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ జవహర్‌నగర్‌లో నీటి ఎద్దడిని నివారించడానికి ఎన్నో పిర్యాదుల అనంతరం అక్టోబర్ 2023లో వాటర్‌లైన్ మంజూరైందని, సదరు కాంట్రాక్టరుకు గత మార్చి, ఏప్రిల్‌లోనే బడ్జెట్ మంజూరు కూడా అయిందన్నారు. అయితే అప్పట్లో ఎన్నికల కోడ్ రావడంతో పనులు ఆగిపోయాయని, తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో అధికారులు ఇక తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. వాటర్ వర్క్స్ జీఎం, డీజీఎం, మేనేజర్‌లను పదే పదే పనులు మొదలు పెట్టాలని కోరినా తాత్సారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీఎంని అడిగితే ఎండి అశోక్‌రెడ్డి ముహూర్తం పెట్టాలంటున్నారని, తేదీ కూడా వాళ్లే నిర్ణయిస్తారట అని నిట్టూర్పు విడిచారు. పనులు మొదలు పెట్టాలంటే ఇంచార్జి మినిస్టర్ రావాలట, అసలు అధికారులకు రాజకీయాలెందుకు? అని ఆమె ప్రశ్నించారు. మినిస్టర్ టైం ఇచ్చేవరకు ప్రజలు బిందెలు చేతిలో పట్టుకుని ఎదురు చూడాలా?...అయినా స్థానిక ప్రజా ప్రతినిధులుగా ఎమ్మెల్యే, కార్పొరేటర్‌గా తాను ఉండగా పనులు పెట్టడానికి ఇబ్బంది ఏంటని దేదీప్య పేర్కొన్నారు. వేసవి వచ్చేసినా నీటి ఇబ్బందులు అలాగే ఉన్నాయని, ఎలాగూ కొత్త బడ్జెట్‌కు ఆస్కారం లేదు, కనీసం తమ బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన బడ్జెట్‌తోనైనా పనులు మొదలు పెట్టాలని ఆమె అధికారులను కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓషధి వెల్‌నెస్ క్లినిక్ వారి ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

- పెద్ద ఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్న కాలనీ వాసులు
- ఆరోగ్య వనస్థలి – ఆరోగ్య కుటుంబం ఓషది వెల్‌నెస్ క్లినిక్ లక్ష్యం
- వేముల జైపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి గడ్డమీది






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఓషది వెల్‌నెస్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో వనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. కాలనీల వాసులు పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఓషది హెల్త్ అండ్ వెల్‌నెస్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరం 5వ శిబిరం అని, ఆరోగ్య వనస్థలి ని రూపొందించి ప్రతి ఇళ్లు, ప్రతి కుటుంబం సంపూర్ణమైన ఆరోగ్యాన్ని ఆస్వాదించాలనే లక్ష్యంతో తాము ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వేముల జైపాల్‌రెడ్డి, గడ్డమీది గోపాల్‌రెడ్డిలు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులు, డైట్ కౌన్సిలర్లు, ఈఎన్‌టి స్పెషలిస్టులు ఉచితంగా సంప్రదింపులు జరిపి రోగులకు మందులు అందజేశారని తెలిపారు. కాలనీలలో ఉన్న సీనియర్ సిటిజన్లు, యువత రోజు వారిగా క్షణం తీరిక లేని వారు యువత ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఓషది వెల్‌నెస్ క్లినిక్‌లు, స్టోర్‌లను సంప్రదించి తగిన వైద్య సలహాలు పొందాలని తద్వారా ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని వారు సూచించారు. ఓషది వెల్‌నెస్ క్లినిక్‌లు, స్టోర్‌లు థెరిపిలు తమ సేవలను అందిస్తున్నాయని వైద్యుల సలహా మేరకు తాము రోగులకు ప్రామాణికమైన కేరళ పంచకర్మ చికిత్సలను అందిస్తున్నామని ఈ సందర్భంగా నిర్వాహకులు వేముల జైపాల్‌రెడ్డి, గడ్డమీది గోపాల్‌రెడ్డి, నాంపల్లి శ్రీకాంత్, పాపిరెడ్డిలు తెలిపారు. పూర్తి వివరాలకు 9032 346359, 9000900648 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని వారు తెలిపారు.

## మెల్కోటి పార్క్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం ..



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : మెల్కోటే పార్క్ లో వాకార్స్ సౌకర్యార్థం జి హెచ్ ఎం సి నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ రెడ్డి లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యాయామంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు భూషణ్ రావు, సీనియర్ సిటిజన్స్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయండి

### జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్‌కు కార్పోరేటర్ రాగుల వినతి




వన స్థలిపురం, మేజర్‌న్యూస్ః వనస్థ లి పురం డివిజన్ పరి దిలోని పలు కాల నీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిధులు కెటాయిం చాలని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పటేల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి ప్రత్యేక నిదులు కెటాయించాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కార్పోరేటర్‌తో పాటు వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం నాయకులు సాయికిరణ్‌గౌడ్ ఉన్నారు.

## ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం నాడు ఓమ్ని ఆసుపత్రి ఆధ్వర్యంలో బాలాజీనగర్ కమ్యూనిటీ హాల్ లో మెగా ఉచిత వైద్య అరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, స్పైన్ సర్జన్, గైనకాలజీ , ప్రాదమిక పరిక్షలు చేశారు ఈ కార్యక్రమములో నియోజక వర్గం కో- ఆర్డినేటర్ సతీష్ అరోరా, ఓమ్ని హాస్పిటల్ సిఓ డాక్టర్ వారిస్ , జిఎం శ్రీనివాస్ , సుభాష్ గౌడ్, కంచనపల్లి నాగరాజు, ఆరోగ్య రెడ్డి, జస్వంత్ , అసిఫ్ ఖాన్ , కృష్ణ రెడ్డి, అశోక్, సావిత్రి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహాకుంభమేళాకు తరలిన కార్పొరేటర్ దంపతులు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో జరుగుతున్న మహా కుంభ మేళాలో మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ దంపతులు తమ కుటుంబసభ్యులతో కలిసి పవిత్ర స్నానం చేశారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి ఓల్డ్ సఫిల్ గూడకు చెందిన గౌలీకర్ మహేందర్ లావణ్య దంపతుల ఏకైక కుమార్తె శ్రేయ, నర్సింగ్ రావు అనురాధ దంపతుల ద్వితీయ పుత్రుడు జయకుమార్ వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. కాప్రా సర్కిల్ పరిధిలోని చక్రిపుర క్రాస్ రోడ్ సమీపంలోని శ్రీ కృష్ణ కన్వెన్షన్ లో జరిగిన వీరి వివాహానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్ ఏ.కె. మురుగేష్, బీఆర్ఎస్ సీనియర్ నేతలు ఎన్.వీరేశం యాదవ్, బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, అమీనుద్దీన్, గౌలీకర్ శైలేందర్, గౌలీకర్ దినేష్ కుమార్, నవాబ్ తదితరులు హజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

## సంకష్టహర చతుర్ధి గణపతి హెూమం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఆదివారం మాఘ మాసం శ్రీ వినాయక స్వామి విశేషమైన రోజు సంకష్టహర చతుర్ధి వచ్చిన సంధర్భంగా ప్రసిద్ధి చెందిన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ మహాగణపతి ఆల యంలో ఆలయ ఈవో ఎన్ లావణ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి సామూహిక గణపతి హెూమం ఘనంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణలతో హెూమం ఆద్యంతం ఎంతో వైభవంగా జరిగింది మరియు హెూమం లో పాల్గొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## రేవంత్ రెడ్డి నీకు తగునా.. వర్గీకరణ నీకు అవసరమా . వొద్దు అంటే..

# మా జాతి బ్రోకర్ల చేత, మా పైనే దాడులు చేయిస్తున్నావు




హైదరాబాద్ / మేజర్ న్యూస్ : వర్గీకరణను వ్యతిరేకిస్తూ పోరాడుతున్న మాలమహానాడు ( పి వి రావు) జాతీయ మాలమహానాడు ( వి ఎల్ రాజు) సంఘాలను భేదిరిస్తూ, బ్లాక్ మెయిల్ చేస్తూ, తమకు, తమ కుల సంఘహాలే బెదిరిస్తూ ఫోన్ కాల్స్ చేయడం,. అమ్మ పాలు తాగి రొమ్మును గుద్దినట్టే అని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ నిప్పులు చేరిగారు. రాజ్యాంగంలో ఎస్సి లకే రిజర్వేషన్ లు మాదిగ, మాల, ఇంకా లేవు అనేది సుప్రీం కోర్ట్ కు, తెలంగాణ ప్రభుత్వం కు తెలియదని అనుకోలేమని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ. ఎస్సి వర్గీకరణ వ్యతిరేకపోరాట సమితి జాతీయ వైస్ చైర్మన్. గుర్తు చేశారు. రాజంగాన్ని కాపాడాలిసిన సుప్రీం కోర్ట్ చేస్తున్న, ఇస్తున్న తీర్పులు ఏమిటో ఎస్సి, ఎస్టీ కేసుల్లో పునహ సమీ క్షించుకోవాలని, పబ్బతి గుర్తు చేసారు. మాలలు గల్లీ నుండి, ఢిల్లీ వరకూ, కాంగ్రెస్ కు మద్దత్తు గా నిలబడిన మాలలు, తెలంగాణా లో గెలిపిస్తే, నేడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం మాలలను పూర్తిగా విచ్చిన్నం చేసిన రేవంత్ కొంతమంది దళారీ మాల సంఘాల నాయకులను ఆర్థికంగా వాడుకుని, మంద కృష్ణ కు మద్దతు ఇచ్చి కులాన్ని 57కులాలను మోసం చేసిన, మాల జె ఏ సి లు. ఇప్పుడు ఎవరి కోసం పోరాదు రున్నాయిమాలలారా మోసపు సంఘాలను తరిమి కొట్టండి.బిక్షం ఎత్తుకున్నట్టు రేవంత్ రెడ్డి కాళ్ళపై మోకరిల్లిన మాల సంఘాలు, ఇప్పు.డు మాలల కోసం, వర్గీకరణ ను మొదటి నుండి వ్యతిరేకంగా గొంతు విప్పి పోరాటం చేస్తున్న. వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, జాతీయ చైర్మన్ వడ్లమూరి కృష్ణ స్వరప్ కు, ప్రభుత్వం చేతిలో ఉన్న, వర్గీకరణ వ్యతిరేక, మాల సంఘాల పేరుతో దండుకుంటున్న జేఏసీ పేరు తో చాలామని అవుతున్న, డా. బి ఆర్. అంబేద్కర్ గురించి, రాజ్యాంగం కూడా తెలియసని. చదువే రాని పోరంబోకులు, ఆయనకు ఫోన్ లు చేసి తమ దారికిరావాలని, మాదిగలకు మద్దతుగా నిలవాలని బెదిరిస్తున్నారని, ఆడియో కాల్ విడు దల చేసారు. ఐనా ఎత్తిన జెండా దించేది లేదన్నా రు. రాజ్యాంగాన్ని నమ్ముతాము మేము, నిజమే అయితే మాల ల పక్షాన పోరాదండి డి. ను చూస్తూ వర్గీకరణ కు అనుకాలంగా మాట్లాడు తున్నారు. మాల మహానాడు వ్యవస్థపాక అధ్యక్షులు పి వి రావ్ వారసునుగా నేను పనిచేస్తూ జాతి కోసం నిలబడ్డాను కనుకనే నన్ను ఈ జోకుడు గ్రూప్ లు డబ్బులు కోసం కాంగ్రెస్ దగ్గరికి మళ్ళీ మళ్ళీ వెళు తున్నారు. మర్యాద గా వర్గీకరణ ను కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సి లు అడ్డుకోకపోతే మాలద్రోహులుగా మిగిలి పోతారని శ్రీకృష్ణ హెచ్చరించారు. లేదంటే మీ పదవులకు రాజీనామా చేసి ఓపెన్ కాటగిరి సీట్లలో గెలవండి. ఎంతకాలం మీరు మీ కుటుంబ సభ్యులు మాత్రమే ఉంటారా. అప్పుడు అగ్రకులలకు మాల మాదిగలకు తేడా ఎక్కుడుందని పబ్బతి శ్రీకృష్ణ విమర్శించారు

# చక్రధర్‌గౌడ్‌ను వేధింపులకు-బెదిరింపులకు గురి చేసిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పంజాగుట్ట పోలీసులు

## అరెస్టు అయిన వారిలో మాజీ మంత్రి హరీష్‌రావు పి.ఏ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః తన ఫోన్‌ను ట్యాప్‌చేసి,మానసికంగా వేధించడంతోపాటు బెదిరింపులకు గురిచేసిన మాజీ మంత్రి టి.హరీష్‌రావు పి.ఏ.,నగర టాస్క్‌ఫోర్స్ మాజీ డి.సి.పి. పి. రాధాకిషన్‌రావులపై తగిన చర్యలు తీసుకోవాలంటూ సిద్దిపేట్‌కు చెందిన సంఘ సేవకుడు,స్థిరాస్థి వ్యాపారిఅయిన చక్రధర్‌గౌడ్ లిఖిత పూర్వకంగా పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును అందుకున్న పోలీసులు ఏట్టకేలకు ఈ కేసుకు తగిన ప్రాణంపోశారు. సిద్దిపేట్‌కు చెందిన భవాని కమ్యూనికేషన్స్ సిమ్ కార్డ్స్ సేల్స్ ఎగ్జిక్యూటీవ్‌గా పనిచేస్తున్న తొడుపునూరి సంతోష్‌కుమార్ (35),సిద్దిపేట్‌లోని సీతారాంనగర్‌కు చెందిన కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న బండి పరశురాములు (34),సిద్దిపేట్‌లోని రాంనగర్‌కు చెందిన తెల్‌జీర్ వంశీకృష్ణ (37),నల్గొండ జిల్లాలో ఆరోగ్యశ్రీ విభాగంలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. హరీష్‌రావు మంత్రిగా ఉన్న సమయంలో పి.ఏ.గా వ్యవహరిస్తున్న టి. వంశీకృష్ణ ,తన తోటి సహచరులైన టి. సంతోష్‌కుమార్, బండి పరశురాములును తన వెంట పెట్టుకుని,చక్రధర్‌గౌడ్‌ను బెదిరిండచం,వేధింపులకు గురిచేశాడు. అంతేగాక అప్పటి టాస్క్‌ఫోర్స్ డి.సి.పి.గా వ్యవహరించిన,మాజీ పోలీస్ అధికారి పి. రాధాకిషన్‌రావుల సహకారం తీసుకుని, చక్రధర్‌గౌడ్ ఫోన్‌ను ట్యాపింగ్‌చేసి, అతన్ని మానసికంగా వేధించడమేగాక, బెదిరింపులకు పాల్పడడంతో,గత్యంతరంలేక బాధితుడు చక్రధర్‌గౌడ్ గత ఏడాది పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని వెస్ట్ జోన్ డి.సి.పి. విజయకుమార్ తెలిపారు. నిందితుల్లో ఒకరు, చక్రధర్‌గౌడ్‌ను నకిలీ సిమ్‌కార్డుతో,ఇతరులద్వారా బెదిరించడం,బ్లాక్‌మెయిలింగ్,వేధింపులకు గురిచేసినట్లు పోలీసు విచారణలో తేలిందన్నారు. నిందితులను పట్టుకోడానికోసం ప్రత్యేకంగా టీమ్‌లను రంగంలోకి దింపి,ముగ్గురు నిందితులను అరెస్టుచేసి,కోర్టులో హాజరు పరచగా, న్యాయస్థానం వీరికి ఈనెల 28వ తేది వరకు రిమాండ్‌కు తరలించడంతో వీరిని జైలుకు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసులో ఏ-1గా మాజీ మంత్రి టి. హరీష్‌రావును,ఏ-2గా మాజీ టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. పి. రాధాకిషన్‌రావులను చేర్చినట్లు డి.సి.పి. తెలిపారు.

**నిందితుడు వంశీకృష్ణ అక్రమాలు లీలలు....**సిద్దిపేట్‌కు చెందిన వంశీకృష్ణ కొంతకాలం పాటు నల్గొండ జిల్లా ఆరోగ్యశ్రీ మేనేజర్‌గా పనిచేశారు. అక్కడ పలు అక్రమాలకు పాల్పడిన ట్లు తేలడంతో ఉన్నతాధికారులు అతడిని విధులనుంచి తొలగించారు. అయితే వంశీ కృష్ణ 2023 జూన్‌లో మాజీ మంత్రి హరీష్‌రావు పేషీలో చేరి,ఆయనకు పి.ఏ.గా వ్యహరిస్తూ డిసెంబర్ వరకు పనిచేశాడు. అక్కడ పనిచేసే సమయంలోనే సిద్దిపేట నివాసి అయిన భవాని కమ్యూనికేషన్స్ నిర్వాహకుడు సంతోష్‌కుమార్,కారు డ్రైవర్ పరశురాములు సహాయంతో మరణించిన రైతు గుర్తింపు కార్డును ఉపయోగించి,సిమ్‌కార్డు తీసుకుని,ఆ మొబైల్ నెంబర్‌ను ఉపయోగించి ఎన్నో అక్రమాలకు పాల్పడినట్లు, చక్రధర్‌గౌడ్‌ను స్థానికంగా ఏదగనీయకుండా అతన్ని తరచుగా వేధింపులకు,బెదిరింపులకు,బ్లాక్‌మెయిలింగ్‌లకు పాల్పడినట్లు పోలీసు విచారణ తేలింది. వాట్సాప్ నెంబర్ ఆధారంగా ధర్యాప్తు చేపట్టిన పోలీసులు వంశీకృష్ణ ముఠా సాగించిన అక్రమాలను గుర్తించి,తగిన అడ్డుకట్టవేశారు. ఈ మొబైల్ నెంబర్‌ద్వారానే నకిలీ బిల్లులద్వారా ఆరోగ్యశ్రీ నిధులనుకూడ వంశీ కృష్ణ పక్కదారి పట్టించి ఉండవచ్చనే అనుమానాలు తమకు కలుగుతున్నట్లు వెస్ట్ జోన్ డి.సి.పి. విజయ్‌కుమార్ తెలిపారు. మొత్తానికి మాజీ మంత్రి హరీష్‌రావు పి.ఏ.వంశీకృష్ణ ముఠా సాగించిన ఆగడాలకు సంబంధించిన వార్త ప్రస్తుతం రాష్ట్రంలో వైరల్ అవుతుంది.

# బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడుని కలిసిన సాయికుమార్

హాయత్ నగర్, మేజర్ న్యూస్: రంగారెడ్డి జిల్లా బీసీ సంఘం యువజన విభాగం జనరల్ సెక్రెటరీగా నర్మదా సాయికుమార్ (చంటి) ని నియమించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృా ఎష్ణయ్యను కలిశారు. జాతీయ అధ్యక్షుడు సాయికుమార్కు శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవిని అప్పగించిన బీసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జే. అంజికి ధన్యవాదాలు తెలిపారు.



## హాఫీజ్ పెట్ డివిజన్‌లో పర్యటించిన జగదీశ్వర్ గౌడ్






హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృాఎద్ధికి నిరంతరం కృాఎషి చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్ లో నిర్మిస్తున్న నాలా పనులను, ఈర్ల చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మనం చేసే పనులు రాబోయే తరాలకు మేలు జరిగేలా ఉండాలని అన్నారు. తన దృాఎష్టికి వచ్చే ప్రతి అంశాన్ని ప్రభుత్వ దృాఎష్టికి తీసుకువెళ్లి ప్రజలకు మంచి జరిగేలా చూస్తానని తెలిపారు. గెలుపోటములకు అతీతంగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం ఉంటుందని మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కృాఎష్ణ ముదిరాజ్, బంగారు బాబు, ప్రసాద్ రెడ్డి, విఘ్నేశ్వర్ రెడ్డి, కృాఎష్ణ కుమార్, మూర్తి, కన్నారావు, హరిప్రసాద్, కిషోర్, వినయ్, కుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియో, రిహబ్ సెంటర్ ప్రారంభం




హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ సహారా ఎస్టేట్స్ లో ఏర్పాటు చేసిన సహారా ఫీజియో, రీహబ్ సెంటర్ ను జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆదివారం హాస్పిటల్ నిర్వాహకులు డా.ఆస.లక్ష్మి నర్సింహ్మలు (ఎంపీటీ ఆర్థోపెడిక్స్)తో కలిసి ఉచిత ఆర్థోపెడిక్ (ఎముకల కీళ్ళ) వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ భార్గవి , డాక్టర్ అబ్దుల్లా, డాక్టర్ అశ్విని, డాక్టర్ కృాఎతి, సీనియర్ సిటిజన్స్ సత్యనారాయణ, జానీ మియా, రామచంద్ర రెడ్డి, ఆదినారాయణ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన,శ్రీఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,బిజేపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మెంబర్లు బేతి సుభాష్ రెడ్డి ని ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి సీనియర్ నాయకులు నాథం,కొమ్ము నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## కత్తితో సంచరిస్తూ తప్పించుకుని తిరుగుతున్న రౌడీషీటర్‌ను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్-సౌత్ జోన్ టీమ్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో మర్డర్,డకాయిటీ కేసుల్లో ప్రదాన నిందితుడిగా ఉంటూ కత్తితో సంచరిస్తూ ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్న ఓ రౌడీషీటర్‌ను టాస్క్‌ఫోర్స్-సౌత్ జోన్ టీమ్ పోలీసులు అరెస్టుచేసి, అతనివద్దనుంచి ఓ కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. అదనపు డి.సి.పి. తెలిపిన వివరాల ప్రకారం....ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫలక్‌నుమాకు చెందిన మహ్మద్ అబ్దుల్ అన్సర్ (24) ఏ.సి.టెక్నిషియన్‌గా పనిచేస్తుంటాడు. ఇతను దురవ్యసనాలకు బానిసై,ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌లో ఇతనిమీద పలు క్రిమినల్ కేసులు నమోదు అయి,ఏకంగా ఇతనిమీద ఓ.వి. రౌడీషీట్‌ను పోలీసులు ఓపెన్ చేశారు. ఇతను పగలు ఏ.సి.పనులు పూర్తిచేసుకుని,అర్ధరాత్రిపూల కత్తిపెట్టుకుని,బస్తీల్లో తిరుగుతూ దారినపోయే వారిని బెదిరించి,వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవాడని అదనపు డి.సి.పి.తెలిపారు. ఇతనిమీద మల్కాజ్‌గిరిలో ఎన్.బి.డబ్ల్యు. డకాయిటీ కేసు, భవానినగర్ పి.ఎస్.లో ఎన్.బి.డబ్ల్యు. మర్డర్ కేసు పెండింగ్‌లో ఉందని,ఇతనికోసం త మ పోలీసులు గాలిస్తుండగా, తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం రౌడీషీటర్ మహ్మద్ అబ్దుల్ అన్సర్‌ను పట్టుకుని,అతనివద్దనుంచి కత్తిని స్వాధీనం చేసుకుని,ఫలక్‌నుమా పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర,ఎస్.ఐ.లు జి.ఆంజనేయులు, కె.నర్సింహులు, ఎం.మహేష్,ఎన్.నవీన్‌తోపాటు సిబ్బంది, ఫలక్‌నుమా పోలీసులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుందాం

### ఆరోగ్యాలను పరిరక్షించుకుందాం : కార్పోరేటర్ కళ్లెం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కాలనీల లో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరా లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా కాలనీల వాసులు ఎప్పటి కపుడు తమ ఆరోగ్య పరీక్షలు చేయిం చుకొని ఆరోగ్యాలను కపాడుకోవాలని కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి సూచించారు. కమలానగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో సుప్రజ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో కార్పోరేటర్ పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ప్రతినిత్యం చురుకుగా ఉంటూ కాలనీలలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు.కాలనీల వాసుల సంక్షేమం కోసం, సమాజ హితం కోసం వారు చేసే కార్యక్రమాలు హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ సర్కిల్ ఆసరా కమిటి ఉపాధ్యక్షులు పాటి యాదిరెడ్డి, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి సారంగ ం, కాలనీ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, మహిళా సంక్షేమ సంఘం అద్యక్షులు మోతె పూలమ్మ, బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగని శ్రీను, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం సభ్యులు విఠల్, గోవర్దన్, అచ్చయ్య, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ప్రభాకర్ రెడ్డి నగర్ లో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం పునర్నిర్మాణ అనంతరం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్ బో గ్లోబల్ స్కూల్‌లో ఉచిత డెంటల్ చెకప్ క్యాంప్

- పాల్గొని పరీక్షలు చేయించుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులు
- పిల్లల ఆరోగ్య సంరక్షణలో భాగంగానే ఉచిత వైద్య శిబిరం
- రెయిన్ బో గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ హెన్నా బెట్టీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం రెయిన్ బో గ్లోబల్ స్కూల్‌లో ఆదివారం ఉచిత డెంటల్ చెకప్ క్యాంప్ నిర్వహించారు. రెయిన్ బో గ్లోబల్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో చైర్మన్ ఎం.ఎం. షరీఫ్, హెడ్ ఆఫీస్ టీం సభ్యులు మూర్తి, ఇమ్రాన్, ప్రసన్న, నళిని సమన్వయంలో, ప్రిన్సిపాల్ హెన్నా బెట్టీ



నేతృత్వంలో పాఠశాల విధ్యార్థులు, తల్లిదండ్రుల కోసం ఉచిత దంత పరీక్షా శిబిరం విజయవంతంగా నిర్వహించినట్లు పాఠశాల మేనేజ్ మెంట్ తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో డాక్టర్ గౌరి, డాక్టర్ ప్రతేజ్ విధ్యార్థులకు, స్థానిక ప్రజలకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. ప్రాథమిక చికిత్సలు, ఆరోగ్య సలహాలు కూడా అందించారు. పిల్లల ఆరోగ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రెయిన్ బో గ్లోబల్ స్కూల్ యాజమాన్యం భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య శిబిరాలను నిర్వహించేందుకు కృషి చేస్తుందని ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్‌మెంట్ సభ్యులు తెలిపారు. పిల్లల ఆరోగ్యం పట్ల పాఠశాల యాజమాన్యం తగిన ప్రాధాన్యం తీసుకుంటుందని వారు తెలియజేశారు.

# విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు ఆచార్య వెదకుమార్

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ జూనియర్ విద్యా ర్థుల ప్రతిభ వెలకట్టలేనిదని, ఆచార్య. వేద కుమార్ కొనియాడారు. తెలంగాణ కోసం అనేక సంస్థల ద్వారా పోరాడిన వేదకుమార్ నేటికీ స్వచ్ఛందంగా విద్యా దానం చేస్తూ, లాబాపేక్ష లేకుండా విద్యను అందిస్తున్నారు. పిల్లలు. ( విద్యార్థులు ) ఎదురుచూస్తున్న వార్షిక స్పోర్ట్స్ మీట్ లో ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ ప్రీ ప్రైమరీ విద్యార్థులు శక్తి, ఉత్సాహం, టీమ్ వర్క్ ప్రదర్శించి కార్యక్రమంలో పాల్గొన్నారు. మైఖేల్ ఆశిష్ వ్యాఖ్యాతగా వ్యవహరించి జ్యోతి వెలిగించడంతో, కార్యక్రమం ప్రారంభమైంది. జ్ఞానం, సంకల్పానికి ప్రతీకగా నిలిచిందన్నారు.

పీపీ-2కు చెందిన ఇద్దరు విద్యార్థులు, స్వాగతం పలికి వేడుక వేదికను సిద్ధ పరిచారు. జయలక్ష్మి కొరియోగ్రఫీ అద్భుతమైన నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డీన్ రామాంజుల

ఓజీఎస్ (%ా+ూ%) జూనియర్స్ ప్రిన్సిపాల్ ఫాతిమా, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ రేఖారావు, ఎస్ఎస్సీ అధ్యాపకులు రాజశ్రీ దాగా, స్ఫూర్తిదాయక ప్రసంగాలతో విద్యార్థులు క్రీడాస్ఫూర్తి, పట్టుదలను అలవర్చుకున్నారు. ఫ్లవర్ గార్లాండ్స్, పోమ్స్, గొడుగు, క్రికెట్ బ్యాట్స్ వంటి ఉపకరణాలను ఉపయోగించి విద్యార్థులు తమ సమన్వయ, సృజనాత్మకతతో ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో, నృత్య ప్రదర్శనలు ఒక ప్రధాన హైలైట్ గా నిలిచాయి. నర్సరీ విద్యార్థులకు బహుమతులు అందజేయడం, ముఖ్య అతిథిదులను సన్మానించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ముఖ్య అతిథి శ్రీమతి అంజలి రజ్దాన్ తన ప్రసంగంలో ఎన్ఈపీ 2020 గురించి మాట్లాడుతూ.దేశంలో కొత్త విద్యా వ్యవస్థను ఎలా రూపొందిస్తుందో నొక్కి చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహితుల్లా ఉండాలని, వారి చదువులో, ఎదుగుదలలో చురుకుగా పాల్గొనాలని ఆమె ప్రోత్సహించారు. కొత్త తరం- జెన్ ఆల్ఫా- బోధన లో వినూత్న విధానాలు



అవసరమని ఆమె గుర్తు చేశారు, అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా మార్చడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. చీఫ్ పాట్రన్, పాఠశాల వ్యవస్థాపకుడు శ్రీ వేదకుమార్ మణికొండ మాట్లాడుతూ విద్యార్థుల ఐక్యత, కృషిని యాడారు, వారి అంకితభావాన్ని మరియు సమగ్ర విద్య పట్ల పాఠశాల యొక్క నిబద్ధతను ప్రశంసించారు. ప్రతి పిల్లవాడి నాడిని అర్థం చేసుకొని వారి ఆశయాల వైపు వారి నడిపించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్తూ,. వారు అభివృద్ధి చెందడానికి సరైన మద్దతు పొందేలా చూడడం ప్రతి తల్లితండ్రులు, అధ్యాపకుల కర్తవ్యం అన్నారు.స్కూల్ ఓజీఎస్ జూనియర్స్ ను తీర్చిదిద్దడంలో వారి వెనుక ఉన్న దార్శనికురాలు శ్రీమతి ప్రార్థనా మణికొండ కు ప్రత్యేక ప్రశంస లభించింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అపారమైన సహకారం అందించినందుకు కరస్పాండెంట్ శ్రీ ప్రభాకర్ ను కూడా ప్రశంసించారు.వార్షిక స్పోర్ట్స్ మీట్ కేవలం అథ్లెటిక్ ప్రతిభ యొక్క వేడుక మాత్రమే కాదు, క్రీడలు, టీమ్ వర్క్ మరియు సంపూర్ణ అభ్యాసం ద్వారా యువ మనస్సులను పెంపొందించడానికి ఒజిఎస్ జూనియర్స్ యొక్క నిబద్ధతను ప్రతిబింబించింది. కట్టా ప్రభాకర్ కరస్పాండెంట్ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ మొబైల్: 8106721111

## డా.నందిని సిధారెడ్డి 'ప్రజాకవి'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ,తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో ముగ్గురు కవుల 70వ పుట్టినరోజును పురస్కరించుకుని సాహితీసభ నిర్వహించారు.ఈ వేడుక రవీంద్రభారతిలో జరిగింది. డా.నందిని సిధారెడ్డి, డా.నాళేశ్వరం శంకరం, కందుకూరి శ్రీరాములు సాహితీవైభవంపై సదస్సు జరిగింది. నరేశ్ చారి, డా.బెల్లంకొండ సంపత్‌కుమార్,డా.తూర్పు మల్లారెడ్డిలు కందుకూరి సాహిత్యంపై మాట్లాడారు. కందాళై రాఘవాచార్య, డా.రూప్‌కుమార్ డబ్బీకార్‌లు డా.నాళేశ్వరం శంకరం సాహిత్యంపై ప్రసంగించారు. డా.పోరెడ్డి రంగయ్య, డా.వి.శంకర్‌లు డా.నందిని సిధారెడ్డి సాహిత్యంపై ప్రసంగించారు.గడ్డం సులోచన, డా.కొండపల్లి నీహారిణి,బైసాదేవదాసు, దేశపతి శ్రీనివాస్, డా.మామిడి హరిక్రిష్ణ దేవీప్రసాద్, విరాహత్ అలీలు సదస్సును లాంఛనంగా ప్రారంభించారు. డా.నందిని సిధారెడ్డి 'ప్రజాకవి' అని డా.వి.శంకర్ పేర్కొన్నారు.కేవలం సాహిత్యం మాత్రమే రాయడమే కాకుండా తన భావజాలానికి కట్టుబడి విలువలను పాటించిన ధీశాలి నందిని సిధారెడ్డి అని శంకర్ పేర్కొన్నారు. స్త్రీవాదసాహిత్యం సృష్టించిన ఫెమినిస్టులు కంటే మహారచయిత చలం సృష్టించిన స్త్రీవాద సాహిత్యం గొప్పదని నాళేశ్వరం శంకరం పేర్కొన్నారు. కందుకూరి శ్రీరాములు మంచి సాహితీకార్యకర్త అని పలువురు వక్తలు ప్రశంసించారు.

## హైదరాబాద్‌లో అపోలో సమగ్ర ఆరోగ్య కేంద్రం ప్రారంభం



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : అపోలో హెల్త్ కీలక ముందడుగు వేస్తూ హైదరాబాద్ నార్సింగిలో 6500వ అపోలో ఫార్మసీని ప్రారంభించింది. ఇదే ప్రాంగణంలో అపోలో క్లినిక్, డయాగ్నోస్టిక్స్ సేవలు కూడా అందుబాటులోకి వచ్చాయి. అపోలో హెల్త్ కో. లిమిటెడ్ ప్రమోటర్ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ శోభనా కామినేని మాట్లాడుతూ, 'వన్ అపోలో' మోడల్ ప్రజలకు నమ్మకమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు. అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి ఈ క్లినిక్-ఇన్-ఫార్మసీ మోడల్ రోగులకు త్వరగా వైద్య సేవలు అందించేందుకు కీలకంగా మారుతుందని అన్నారు. వచ్చే రెండేళ్లలో 1000 కొత్త ఫార్మసీలు, క్లినిక్స్, డయాగ్నోస్టిక్స్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అపోలో లక్ష్యంగా పెట్టుకుంది.

# కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో కాలనీల్లో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ రాబోయే రోజుల్లో ఆదర్శంవంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటానని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.ఆదివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శిల్ప వ్యాలీ కాలనీ వాసులు పలు సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృాఎద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీని కలిసి వినతి పత్రం అందజేశారు.శిల్ప వ్యాలీ కాలనీలో అంవూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్లు ,వరద నీటి కాలువ,డ్రైనేజీ పనులు చేపట్టాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపరిచి , విధి దీపాలను ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు ఎమ్మెల్యే గాంధీని కోరారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శిల్ప వ్యాలీ కాలనీ వాసులు ధీరజ్, గౌతమ్, విద్య సాగర్, గోవర్ధన్ రెడ్డి, విజేందర్ రెడ్డి, సుబ్బారెడ్డి, దిలీప్, బాబు రావు,మణికంఠ , ఆనంద్,మోహన్,వినయ్, ప్రణీత్, మనోహర్, ప్రవీణ్, సంపత్, శోభన, బాల విష్ణు, భరత్, సాయి వినయ్, నవీన్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# బాలోత్సవం..నాట్య సందడి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బాలోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సినీ జాతీయ కవి సుద్దాల అశోక్ తేజ మాట్లాడారు తెలంగాణ బాలోత్సవం ప్రజాపాటలకు నృాఎత్య నీరాజనం సుందరయ్య కళా నిలయం లో నిరాఘాటంగా కొనసాగింది ఈ కార్యక్రమంలో సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ భారత దేశం లో 9 నృాఎత్యాలున్నాయని వాటిని శాస్త్రీయ నృాఎత్యాలుగా గుర్తించిన భరతముని నాట్య శాస్త్రాన్నే.. అందరూ అనుసరిస్తారు బాలోత్సవం ప్రజల వద్దకు ప్రజాపాట ను శాస్త్రీయ నృాఎత్య నీరాజనం పేరు తో తీసుకెళ్ళడం గొప్ప పరిణామ మని అన్నారు ప్రయత్నంలో తన వంతుగా ఉచితం గా పాటలు రాసి మీకు అందజేస్తానని అన్నారు. కే సుజావతి అధ్యక్షతన జరిగింది తెలంగాణ బాలోత్సవం నిర్వాహకులు భూపతి వెంకటేశ్వర్లు ప్రదాన ఎన్ సోమయ్య జి.బుచ్చిరెడ్డి ఇ.మమత నృాఎత్య గురువులు, రమణి సిద్ది, ఇందిరా పరాశరం, నృాఎత్య గురువులు రేణుక ప్రభాకర్, ప్రసూన నూతి, గుమ్మడం శైలజ పాల్గొన్న నృాఎత్య విద్యార్థులకు సర్టిఫికెట్,మెడల్ , మెమోంటో లు ,దూరదర్శన్ న్యూస్ రీడర్ విజయ దుర్గ, అందజేసారు శ్రీమతి రాజ్యలక్ష్మి భవ్య హైస్కూల్ ప్రిన్సిపాల్, నవీన్, బ్రాహ్మణి 300 మంది నృాఎత్య విద్యార్థులు 200 మంది తల్లిదండ్రులు నృాఎత్య గురువులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

- కేజ్రివాల్‌కు పట్టిన గతే నితీష్ కుమార్, చంద్రబాబులకు పడుతుంది
- ఎంపీజే రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్




చార్మినార్, మేజర్ న్యూస్:వక్ఫ్ సవరణ బిల్లును తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ముహమ్మద్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ సమస్యల పరిష్కారానికి తమ సంస్థ నిరంతరం కృాఎషి చేస్తుందని ఆయన అన్నారు. ఆదివారంనాడు పురానీహవేలిలోని ఆ సంస్థ కార్యాలయంలో రాష్ట్ర స్థాయి కేడర్ మీటింగ్ జరిగింది. తెలంగాణాలో రాజకీయ, సామాజిక పరిస్థితులు- మన బాధ్యతలు అనే అంశంపై ఆయన మాట్లాడుతూ, ఎంపీజే ఒక రాజకీయేతర, సామాజిక సంస్థ అన్నారు. ఇది కులమతాలకతీతంగా ప్రజల సమస్యలపై పోరాడుతుందన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ముస్లిం వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నదని ఆయన విమర్శించారు. కేంద్రం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును ఎంపీజే తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. దేశంలో చాలా సమస్యలున్నటికీ వాటి పరిస్కారానికి ఏమాత్రం చొరవ చూపకుండా కేవలం ఒక వర్గానికి టార్గెట్ చేస్తూ పాలన సాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం అవలంబిస్తున్న ముస్లిం వ్యతిరేక విధానాలను సెక్యులర్ నాయకులుగా పిలవబడే చంద్రబాబునాయుడు, నితీష్ కుమార్ పరోక్షంగా మద్దతినిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా వారు తమ వైఖరిని మార్చుకో కపోతే ఢిల్లీలో కేజ్రివాల్ కు పట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు. మానవ హక్కుల పరిరక్షణ, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం పాటుపడుతుందన్నారు. అంతేకాకుండా క్షణికావేశంలో తప్పులు చేసి జైళ్లలో శిక్షా కాలం ముగిసినా జరిమానా కట్టలేక జైళ్లలోనే మగ్గుతున్న నిరుపేదలను విడిపించడానికి తోడ్పాటునందించి వారు బయటికి వచ్చిన తర్వాత వారికి ఉపాధికోసం కృాఎషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ అడ్వకేట్ మసూద్ అలీఖాన్ తో పాటు ఎంపీజే రాష్ట్ర ఉపాధ్య క్షురాలు ఫరీసా ఖాద్రి, జనరల్ సెక్రెటరీ సలీమ్ హిందీ, ప్రతినిధులు ఏ.ఏ న యీామ్, షేక్ ఖాసిం, ఫైనాన్స్ సెక్రెటరీ అహ్మద్ హెచ్. షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటి బోర్లు మంజూరు చేయాలి


## ఈటల రాజేందర్‌కు వినతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ మున్సిపల్ కార్యాలయం ముందు గల డబల్ బెడ్రూమ్ ఇండ్ల వద్ద 3,5,8, వ బ్లాక్ ల వద్ద బోర్ సౌకర్యం కల్పించగలరని ఆదివారం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈటెల రాజేందర్ వెంటనే స్పందించి ఫోన్ చేసి తక్షణమే బోర్లు సాంక్షన్ ఇవ్వమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అనంతరం కృాఎష్ణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎలాంటి సరైన సదుపాయాలు కల్పించకుండా ఎలక్షన్లు వస్తున్నాయని ఆదర బాధర ఇండ్లు కేటాయించడం జరిగి ందన్నారు. ప్రజలు ఇళ్లలోకి వచ్చి కరెంట్ లేక నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొం టున్నారని వాపోయారు. ఇప్పటికె ఎంపీ ఈటల రాజేందర్ చొరవతో రెండు బోర్లు వేయించారని, మరో మూడు బోర్లకు ప్రతిపాదన పంపడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గణేష్, మధు, శ్రీనివాస్, షణ్ముఖ్, లత జయమ్మ, ఆర్ పి లక్ష్మి హసీనా రఫ్రన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీయే దేశానికి భరోసా

## యువత రాజకీయాల్లోకి రావాలి : జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : రాహుల్ గాంధీయే దేశానికి భరోసా అని, యువత రాజకీయాల్లోకి రావాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శ్రీ కృాఎష్ణ యూత్ అధ్యక్షుడు అభిషేక్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయనకి జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏఐసీసీ కిసాన్ వింగ్ కో ఆర్డినేటర్, పంజాబ్ రాష్ట్ర మాజీ సీఎం రాజేందర్ కార్ కుమారుడు రాహుల్ సింగ్ సిద్ధు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దీర్ఘకాలిక లక్ష్యాలతో యువత రాజకీయాల్లోకి రావాలన్నారు. విద్యావంతులు సైతం రాజకీయాల్లోకి వస్తున్నారని, ఇది స్వాగతించాల్సిన విషయమని అన్నారు. సమాజ సేవలో శ్రీ కృాఎష్ణా యూత్ ఎల్లప్పుడూ ముందడుగు వేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యం అని, శ్రీ కృాఎష్ణ యూత్ సభ్యులు ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు. గెలుపునకు పొంగిపోయి, ఓటమికి కృాఎంగిపోయే మనస్తత్వం తనది కాదని, తన వద్దకు వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారమే తన మొదటి కర్తవ్యం అని తెలిపారు.

### మధురానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ అధ్యక్ష,కార్యదర్శులుగా వంగ కొండల్ రెడ్డి,వాకిటి అనిలారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా దిరావత్ లింగం నాయక్,కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,కోశాధికారిగా మోగావత్ శ్రీనివాస్ నాయక్,కార్యనిర్వహక కార్యదర్శులుగా సాయి పంతులు,తాత సుజాత,సంయుక్త కార్యదర్శులుగా విలాసాగర్ సుధాకర్,ఈశ్వర్,హనుమ,నిమ్మ ఉదయ్ రెడ్డి,సలహాదారులుగా చంద్రశేఖర్,విజయ్,శ్రీనివాస్ ,మంతునాయక్,కార్యవర్గ సభ్యులుగా అయ్యప్ప,శ్రీవాణి,తాతారావు,ఉదయ్ కుమార్,సతీష్,నరసయ్య,శ్రీకాంత్ రెడ్డి,చందర్రెడ్డి,నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులను చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ప్రజాప్రతినిధులు

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ రేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణ మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు....

